### పేద ప్రజలకు ఊరట..



దస్తురాబాద్, అక్టోబర్ 17 : రెక్కాడితే డొక్కడాని పరిస్థితి సామాన్య ప్రజలది. నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడి నడ్డీ విరుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై ధరలను పెంచుకుంటూ పోతున్నది. దీంతో నిరుపేద కుటుంబాలపై మరింత భారం పడుతున్నది. ప్రస్తుతం సిలిండర్ ధర వెయ్యి దాటింది. కొనే పరిస్థితి లేక కట్టెల పొయ్యిని ఆశ్రయిస్తున్నం. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలో 400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పడం పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఊరటనిస్తుంది. ఆర్థికంగా భారం పడకుండా సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం హర్షనీయం.

**- ఎండపెల్లి సవిత, గృహిణి, దేవునిగూడెం**

### సారు మాటంటే మాటే..



కుభీర్, అక్టోబర్ 16 : నా భర్త ముత్తన్న కాలం జేసిండు. నాకు ఇద్దరు కొడుకులు, బిడ్డ. నేను చిన్న కొడుకు దగ్గర్నే ఉంటున్న. యోడు నూర్లున్న సిలిండర్ బుడ్డీ పన్నెండు నూర్లకు మోది పెంచిండు. మా అసొంటోళ్లు ఏం గావాలె. నేను కట్టెల పొయ్యి మీద కూడా అండిన దాన్నే. ఈ పెంచిన పైసల తోటి కట్టెల పొయ్యే మంచిగనిపిస్తున్నది. సిలిండర్ అయిపోతదంటేనే భయమనిపిస్తున్నది. ఈ పరిస్థితిలో సీఎం కేసీఆర్ సారు సిలిండర్‌ను నాలుగు నూర్లకే ఇస్తానని చెప్పడంతో కాస్త మనసు కుదుటపడ్డది. ఆయన మాటంటే మాటే. ఆయనకే మా ఓటు ఎన్నో పథకాలతోని పేదల అభిమానాన్ని చూరగొన్న అసలు సిసలైన నాయకుడు.

**- ఇందూరు శివ్వబాయి, గృహిణి, పార్డి(బీ)**

### ఇలా ఇస్తారనుకోలే..



భైంసాటౌన్, అక్టోబర్ 17 : గ్యాస్ ధర విపరీతంగా పెరిగి మధ్య తరగతి కుటుంబాలకు పెను భారంగా మారింది. 1200 వరకు పెంచి కంటి తుడుపుగా 200 రూపాయలు తగ్గించినా మా లాంటి కుటుంబాలకు భారంగానే ఉంది. సిలిండర్ కొన్నప్పుడల్లా అంత డబ్బు చెల్లించాలంటే ఇబ్బంది పడుతున్నాం. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో 400లకే గ్యాస్ అందిస్తానని చెప్పడం ఊరట కలిగించింది. ఇలా ఇస్తారని నేను ఊహించలే. సీఎం కేసీఆర్ ఏది చెప్పినా ఖచ్చితంగా చేస్తారు. చేసేదే చెప్తారు. ఆయన మాటకు అంత విలువ ఉంది. ఇచ్చిన హామీ గృహిణులకు ఊరటనిచ్చింది. మళ్లీ కేసీఆర్ సీఎంగా రావాలి.

**- కాంతాబాయి, గృహిణి, దేగాం**

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-AII
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-310252-AII
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# రూ.400

## గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు ప్రకటనపై హర్షాతిరేకాలు

- **అర్హులైన నిరు పేదలకు బీఆర్ఎస్ బంపర్ బొనాంజా**
- **మ్యానిఫెస్టోలో పేర్కొనడంపై పేదలు, సామాన్యుల సంతోషం**

మంచిర్యాల, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పదేళ్ల క్రితం రూ.400లకు గ్యాస్ సిలిండర్ ఇచ్చిండ్రు.. ఫ్రీ కనెన్షన్ అంటే ఆశపడి పేద, మధ్య తరగతి కుటుంబాలు కనెక్షన్ తీసుకున్నయ్. ఎర్రటి సిలిండర్ బుడ్డి ఇంట్లకి రాంగనే ఇగ పొగతోటి బాధ ఉండదనుకున్నరు. కట్టెల తొటి లొల్లి వొద్దనుకున్నరు. కానీ.. కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చినంక గ్యాస్ ధర పెంచుడు మొదలుపెట్టింది. గ్యాస్ రేటు డబుల్ చేసి పేదలపై గుదిబండ మోపింది. దీంతో గిరిజనులు, హరిజనులు, దళితులు, పేదలు అధికంగా ఉండే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల పల్లెలు, గ్రామాల్లో గ్యాస్ కొనుడు బంద్దైంది. ఇంట్లో వంట ఆగింది. మళ్లీ కట్టెలపొయ్యే దిక్కైంది. ఇల్లంత పొగవారింది. కానీ.. ఇప్పుడు తెలంగాణ సర్కార్ గ్యాస్ భారం మొత్తం తామే భరించి పేదలకు రూ.400 పాత ధరకు సిలిండర్ ఇస్తామని ఎన్నికల హామీగా ప్రకటించింది. మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని పెట్టి మరీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. దీంతో గ్యాస్ గోస తప్పనుందని, సీఎం కేసీఆర్ తీసుకుంది గొప్ప నిర్ణయమని అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ధర పెరిగిందనే వాడడం మానేసి, కట్టెలపొయ్యి వాడుతున్నమని, తెలంగాణలో మళ్లో సారి కేసీఆర్ సర్కార్ వస్తే పక్కన పెట్టిన సిలిండర్ బుడ్డిని మళ్లీ ఎలిగిస్తామని చెప్తున్నరు. సారు చెప్పిండంటే చేసి చూపుతడని, రూ.400 గ్యాస్ సిలిండర్ ఆయనతోనే సాధ్యమైతదంటున్నరు. పేదల కష్టాలు ఎరిగి అందరి బాధలు, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అద్భుతమైన మ్యానిఫెస్టోను బీఆర్ఎస్ తీసుకొచ్చిందంటున్నారు. మరోసారి బీఆర్ఎస్ గెలవడం ఖాయమని, ఇచ్చిన హామీలు అమలవడం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నరు.

### సిలిండర్ కొనలేని పరిస్థితి..



ఇచ్చోడ, అక్టోబర్ 17 : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పన్నెండు వందల రూపాయలకు పైగా పెంచింది. ఎన్నికల నేపథ్యంలో గత నెల రెండు వందల రూపాయలు తగ్గించారు. కానీ, ఇప్పుడు సిలిండర్ వెయ్యి రూపాయలకు మా గ్రామానికి తెచ్చి ఇస్తున్నారు. భారీగా ధర పెరగడంతో పేద కుటుంబాలు కొనే పరిస్థితి లేక మళ్లీ కట్టెల పొయ్యినే వాడుతున్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేద కుటుంబాలకు 400కే సిలిండర్ ఇస్తామని ప్రకటించారు. అది అమలు పరిస్తే మహిళలు రుణపడి ఉంటారు.

**- జాదవ్ అనిత, సుంకిడి సర్పంచ్, మండలం సిరికొండ**

### కట్టెల పొయ్యే దిక్కైంది..



తాంసి, అక్టోబర్ 17 : కేంద్రం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలతో కొనలేకపోతున్నాం. ప్రస్తుతం కట్టెల పొయ్యే దిక్కయ్యింది. సీఎం కేసీఆర్ సారు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టడంతో ఎంతో మంది నిరుపేదలకు భరోసా కలిగింది. సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ ధర తగ్గించడంతోపాటు ఆరోగ్య శ్రీ లిమిట్ పెంచుతామని ప్రకటించడం హర్షణీయం. రూ.15 లక్షలతో ఎంతటి ఆరోగ్య సమస్యలైనా వైద్యం చేయించుకోవచ్చు. ఇప్పుడు పెంచుతామని చెప్పడంతో భరోసా ఉంటది. **- రాజమణి, గృహిణి, పొన్నారి**

### చాలా భారం తగ్గుతది..



పెంబి, అక్టోబర్ 17 : బీఆర్ఎస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో400 రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ను ప్రకటించడంతో చాలా వరకు భారం తగ్గుతుంది. ప్రస్తుతం ఉన్న ధరతో అధిక బారమైతున్నది. సిలిండర్ ధర వెయ్యి ఉండడంతో కొన్ని సందర్భాల్లో సిలిండర్‌లో గ్యాస్ నింపుకోలేని పరిస్థితులున్నాయి. అప్పుడప్పుడూ కట్టెల పొయ్యి మీద వంటలు చేసుకోవాల్సిన పరిస్థితి. సీఎం కేసీఆర్ సారు 400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించినట్లు తెలియడంతో చాలా సంతోషమేసింది. కేసీఆర్ బీమా పథకంతో కూడా మాకు లబ్ధి చేకూరనున్నది. బీఆర్ఎస్ పార్టీకే మేము ఓటు వేస్తాం. **- గోదూరి సరోజ, పెంబి**

### ఆర్థిక భారం తగ్గుతుంది..



బజార్‌హత్నూర్, అక్టోబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతీసారి సిలిండర్ ధర పెంచడంతో సామన్యులపై పెను భారంగా మారుతున్నది. కానీ సీఎం కేసీఆర్ సార్ పేద ప్రజల బాధలను తెలుసుకొని అందరికీ అందుబాటులో ఉండేలా సిలిండర్ ధరను తగ్గించి, అందించాలనుకోవడం గొప్ప విషయం. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టంకట్టి భారీ మోజార్టీతో గెలుపించుకుంటాం. బీఆర్ఎస్ పార్టీ అంటేనే ప్రజల కష్టాలు తెలిసిన పార్టీ. ప్రజలంతా అండగా ఉంటారు.

**- పరాచ లావణ్య, సర్పంచ్, బజార్‌హత్నూర్**

## రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లద్దు



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

ఎదులాపురం, అక్టోబర్ 17 : ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బు వెంట తీసుకెళ్లేటప్పుడు సంబంధిత పత్రాలను చూపించాలని జిల్లా ఎన్నికల అధికారి, ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల బ్యాంక్ అధికారులతో మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ప్రచార ఖర్చులను ఎప్పటికప్పుడు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్టీ, టీమ్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసీసీ పకడ్బందీగా అమలయ్యేలా నిరంతరం తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీ బ్యాంకులో ఎన్నికల నిబంధనలకు సంబంధించిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థి రూ.40 లక్ష వరకు ఖర్చు చేసే అవకాశం ఉంటుందని, వారి నూతన ఖాతా వెంటనే యాక్టీవ్ అయ్యేలా బ్యాంకర్లు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. రూ.లక్ష కంటే ఎక్కువ విత్ డ్రా చేసినా ఇతరులు రూ.10 లక్షల కంటే ఎక్కువ డిపాజిట్, విత్ డ్రా చేసినా రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియ, ఏవో అరవింద్ కుమార్, వివిధ బ్యాంకుల మేనేజర్లు అధికారులు తదితరులు ఉన్నారు.

## మద్యం పట్టివేత

నర్సాపూర్ (జీ), అక్టోబర్ 17 : నర్సాపూర్ (జీ) మండలంలోని దర్యాపూర్ గ్రామంలో కోడె ముత్యం అక్రమంగా అమ్ముతున్న మద్యం సీసాలను పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. మద్యం విలువ రూ.3,520 ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పోలీసులు పట్టుకున్న మద్యం సీసాలు